## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో
# ఘనంగా బోనాల వేడుకలు








# సిడిఎంఏ డాక్టర్ టి.కె.శ్రీదేవిని కలిసిన కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్

### మున్సిపాలిటీలో సిబ్బందిని నియమించా లని వినతి

**జహీరాబాద్, జూలై 28(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గంలో కోహిర్ నూతన మున్సి పాలిటీలో సిబ్బందిని నియమించాలని కోరుతూ సీడీఎంఎ డాక్టర్, టికె శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీకి ఉద్యోగ నియామకాలు చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ సిబ్బంది లేక అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని సీడీఎంఎ డాక్టర్ టి. కె శ్రీదేవికి విన్నవించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఆమె సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా సిబ్బంది ని నియమించి నూతన మున్సిపాలిటీ అయిన కోహిర్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



## మాతృ, శిశు మరణాల నివారణకు
# కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 28:-**

జిల్లాలో ప్రసవాల సందర్భంగా మాతృ, శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చోటుచేసుకోకుండా అన్ని స్థాయిల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణులకు గర్భధారణ ప్రారంభ దశ నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించడం ద్వారా మాతృ, శిశు మరణాలను పూర్తిగా నివారించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాతృ, శిశు మరణాల ఆడిట్‌తో పాటు జిల్లాలో గర్భధారణ పూర్వ మరియు - మిగతా3లో

## మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 28:**



తెలంగాణ రాష్ట్ర శాసనసభ హామీల అమలు కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాసనసభ హామీల అమలు కమిటీ ఛైర్మన్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో విస్తృతంగా చర్చించారు.

# పిల్లలకు సంస్కారం నేర్పించండి..!
### దత్తగిరి పీఠాధిపతి డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్

**జహీరాబాద్, జూలై 28(ప్రజా జ్యోతి న్యూస్)**





పిల్లలకు దేశభక్తితో పాటు మంచి సంస్కారం నేర్పించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధి పతి, మహామండలేశ్వర్ డా.సిద్దేశ్వరానందగిరి మహారాజు అన్నారు. మంగళవారం ఆశ్రమం లోని వైదిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల, వేద, కళాశాల విద్యలను అభ్య సిస్తున్న ప్రతి విద్యార్థికి విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, వినయం, సంస్కారం కూడా తప్పనిసరిగా నేర్పించాలని సూచించారు.పిల్లల్లో చిన్నప్పటి నుంచే మంచి సంస్కారం పెంపొందిస్తే వారు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవిస్తారని తెలిపారు. సంస్కారవంతమైన యువతే సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, దేశాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నాగేంద్రయ్య స్వామి, అనిత, పూర్వ వేద విద్యార్థులు సోమేశ్వర్, జ్ఞానేశ్వర్, నిత్యానంద, మహేష్ స్వామి, సోమేష్ పాల్గొన్నారు.

# రైతు వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న జైల్ భరో జయప్రదం చేయండి

**జైల్ భరో కు సిపిఎం సంపూర్ణ మద్దతు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి జి .జయరాజు**




**జహీరాబాద్, జూలై 28 ( ప్రజా జ్యోతి న్యూస్ )** కేంద్ర ప్రభుత్వం అవలం భీస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా, హక్కుల సాధనకు స్వాతంత్ర పోరాట క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో జయప్రదం చేయాలనీ, జైల్ భరోకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజు పిలుపు నిచ్చారు.మంగళవారం సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా జి.జయరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కూలీల హక్కులను హరిస్తూ లేబర్ కోడ్స్, విబిజి రామ్జి తేవడం, రైతు నల్ల చట్టాలను మళ్ళీ తేవడానికి ప్రయత్నిస్తున్న దని వీటికి వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారుస్తుందని, కూలీలను ముంచుతుంది అని అన్నారు. స్వాతంత్రోద్య మంలో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి తో ఈ జైలు భరో కార్యక్రమాన్ని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యంలో ఈ జైల్ భరో జరుగు తుందని, దీన్ని సిపిఎం కార్యకర్తలు జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేష్, ఏరియా కార్యదర్శి బి.రాంచందర్, కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నర్సయ్య , వీరయ్య గౌడ్, చంద్రన్న, సంగన్న, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి శు భాకాంక్షలు తెలిపిన షారుక్ ఖాన్



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 28: తెలంగాణ రాష్ట్ర శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని ఖేడ్ మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షారుక్ ఖాన్ మాట్లాడుతూ.. డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు రావడం నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ఆయన సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అలాగే నారాయణఖేడ్ అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మరిన్ని నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ, చైర్మన్‌గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# జహీరాబాద్ నుండి హోతి(కే) శేఖాపూర్ తాండూరు వెళ్ళే రోడ్డును కొత్తగా వేయాలనీ ఆర్ ఆ బి ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా

**ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి**

**వారంలోపు సమస్య పరిష్కరిస్తాం ఆర్అండ్బి ఎఈ హామీ**

**హామీ అమలు చేయకుంటే ఆర్అండ్బి ఆఫీస్ ముట్టడి లేదా రోడ్ దిగ్బంధం**

**సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్**

**జహీరాబాద్, జూలై 28(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ నుండి తాండూర్ వెళ్ళే రోడ్డు గుంతల మయంగా మారిందని దాన్ని తక్షణమే కొత్త రోడ్ వేయాలని ఆలోపు కనీసం రోడ్డును మరమ్మతులు చేయాలని, ప్రమాదా లను అరికట్టాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళ వారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్అండ్బి ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కనీసం ఈ రోడ్ పై ఉన్న గుంతలను పూడ్చక పోవడం, కొత్త రోడ్ వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. దీంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రత్యేకించి ఈ రోడ్డులో జహీరాబాద్ కు వందలాది మంది కార్మికులు, ప్రజలు పరిశ్రమ లకు, పనులకు డ్యూటీల కోసం వస్తారని, ప్రత్యేకించి రాత్రి వేళల్లో డ్యూటీలకు వచ్చే కార్మికులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, ప్రజలు కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని, రోడ్ వేయాలనీ, ఆలోపు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో పరిష్కరిస్తా మని ఎఈ హామీ అమలు చేయకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్అండ్బి ఆఫీస్ ముట్టడి లేదా రోడ్ దిగ్బంధం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు సలీమొద్దీన్, బాల్ రాజ్, బక్కన్న, నరేష్, కిరణ్, సంగమేశ్వర, బాగేశ్వర్, శ్రీకాంత్, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ రైతువేదికలో ఎల్ నినో, భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 28: వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మండలం లింగాపూర్ రైతువేదికలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులు, భూసార పరీక్షలు, సస్యరక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శంకర్ మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఆధారంగానే రసాయన ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరానికి మించి ఎరువులు వాడటం వల్ల భూమి సారం తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా

ఏఆర్ఎస్ బసంతపూర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావాలు, ప్రస్తుత పరిస్థితులకు అనువైన నూతన వంగడాల ఎంపిక, సస్యరక్షణ చర్యలు, ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు సతీష్, రఘునాథ్, లక్ష్మీకాంత్, బీటీఎం మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాతుర్మాస్య దీక్ష ప్రారంభం సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి

**ప్రత్యేక పూజలు, ఆశీర్వచనాలు**





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 28:** చాతుర్మాస్య దీక్ష ప్రారంభం సందర్భంగా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల శ్రీ చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయాన్ని శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకాలు,అర్చనలు, హారతులు వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతులు ఆలయంలోని మూలవిరాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాం తులతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. చాతుర్మాస్య దీక్ష అనేది సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక ఆచారమని,ఈ నాలుగు నెలల కాలంలో భక్తులు ధర్మాచరణ,భక్తి,సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాధవ నందు సరస్వతి స్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు,వేద పండితులు,ఆలయ నిర్వాహకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మళ్లాలి: జిల్లా ఉద్యాన శాఖ అధికారి పండరి.



**కల్హేర్ 28.జూలై.ప్రజా జ్యోతి** అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగును చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పండరి పిలుపునిచ్చారు. రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, నిర్వహణ, దిగుబడి పెంపు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోందని, నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు, అవసరమైన సహాయాన్ని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లాభదాయకమైన సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయిల్ పామ్ సాగుపై పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు



-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి, కూన వేణు..

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:సంగారెడ్డి పట్టణంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ తల్లి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఐబీ నుంచి ప్రారంభమైన ఈ బోనాల ఊరేగింపు అస్తబల్ వరకు సంప్రదాయబద్ధంగా కొనసాగింది. డప్పు చప్పుళ్లు, డిజే భక్తిగీతాలు, పోతరాజుల విన్యాసాలు, మహిళల బోనాలతో ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా వారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయు పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులను పలకరించారు. వారితో కలిసి చిందులు వేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికీ శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... ప్రజలందరికీ అమ్మవారి కటాక్షం లభించాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి విజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్, నాని, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు కాసిని శ్రీకాంత్, రవి, సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయినాథ్, యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, మురళి, స్వాగత్ ప్రభు, పెంటయ్య, హనుమంతు, సాయి కిరణ్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్, సత్యనారాయణ, మహిళ కమిటీ అధ్యక్షులు అనిత ప్రధాన కార్యదర్శి పద్మావతి, సుధామణి, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్‌గా బాధ్యత స్వీకరణ

### -ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 28:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్‌గా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి ఈ కీలక బాధ్యత దక్కడం నారాయణఖేడ్ నియోజకవర్గానికి గర్వకారణమని ఖేడ్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ఆయన సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ బాధ్యత



నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన మరింత చురుకుగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాతృ, శిశు మరణాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

-మెదటిపేజీ తరువాయి

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం--1994 అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇటీవల నమోదైన ప్రతి మాతృ, శిశు మరణ ఘటనను కేసు వారీగా పరిశీలించారు. ఏ ఆసుపత్రిలో ఘటన చోటుచేసుకుంది, మరణానికి దారితీసిన కారణాలు ఏమిటి, వైద్య సేవలలో ఎక్కడైనా నిర్లక్ష్యం లేదా లోపాలు జరిగాయా అనే అంశాలపై సంబంధిత వైద్య సిబ్బంది నీ ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. వైద్య రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. గర్భిణులను గర్భధారణ ప్రారంభం నుంచే నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని వైద్య పరీక్షలను సకాలంలో నిర్వహించాలని, హై రిస్క్ ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి తక్షణమే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. హై రిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గైనకాలజిస్టులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గర్భిణికి, ప్రతి నవజాత శిశువుకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లి--శిశువుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సమర్థవంతమైన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో పిసి & పిఎన్ డి టి చట్టం--1994ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎంసీహెచ్) డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ శశాంక్, సంబంధిత వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 30లోగా రేషన్ కార్డుదారులు ఈ-కేవైసీ పూర్తి చేయాలి: తాసిల్దార్ అశోక్



కొండాపూర్ ప్రజా జ్యోతి ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా అందుతున్న రేషన్ సరుకుల పంపిణీ సక్రమంగా కొనసాగేందుకు ప్రతి రేషన్ కార్డుదారుడు జూలై 30లోగా ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలని కొండాపూర్ తాసిల్దార్ అశోక్ సూచించారు. రేషన్ కార్డులో పేర్లు ఉన్న ప్రతి సభ్యుడు సంబంధిత చౌక ధరల దుకాణానికి (రేషన్ షాప్) వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయని కార్డుదారులకు భవిష్యత్తులో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.ఇప్పటికీ ఈ-కేవైసీ చేయించుకోని వారు ఆలస్యం చేయకుండా వెంటనే తమ రేషన్ షాపును సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. రేషన్ డీలర్లు కూడా ప్రజలకు పూర్తిస్థాయిలో సహకరించి, ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తాసిల్దార్ అశోక్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువును దృష్టిలో ఉంచుకుని ప్రతి రేషన్ కార్డుదారుడు బాధ్యతగా వ్యవహరించి జూలై 30లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అనర్హులకు డబుల్ బెడ్ రూములు ఇస్తున్నారు

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్ :** డబుల్ బెడ్ రూంలు నిరుపేదలకు ఇవ్వకుండా మంత్రుల కలెక్టర్ల అనుచరులను ఇవ్వడంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. దేశంలో ప్రజలను నిత్యం మోసం చేసే పార్టీనే కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టరాజ్యానికి పాల్పడుతోంది. ఖైతలాపూర్ లో కేసీఆర్ ప్రభుత్వంలో 145 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించారు.నాలా పక్కన జీవిస్తున్న అమృత్ నగర్ తండా వాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశాం. నిరుపేదలై విలేకరులకు ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం అందించాం. హౌసింగ్ బోర్డు వీసీ తరుపున ఒకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. హైదరాబాద్ రంగారెడ్డి కలెక్టర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ రూం. ఖమ్మం లో నివసిస్తున్న మహిళకు కూకట్ పల్లి లో డబుల్ బెడ్ రూం ఇచ్చారని అన్నారు.

ఎండోన్మెంట్ కమిషనర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ప్రత్యూషకి డబుల్ బెడ్ రూం. పొన్నం ప్రభాకర్ పైరవీతో నరేష్ కుమార్ అనే వ్యక్తికి డబుల్ బెడ్ రూం ఇచ్చారు. మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ అల్లుడు శైలజ పేరుమీద మరొకరికి డబుల్ బెడ్ రూం, మంత్రులు కలెక్టర్లు లెటర్లు రాయడం డబుల్ బెడ్ రూములు కేటాయించడం ఇదేనా ప్రజా పాలన. కూకట్ పల్లి నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లు కట్టించి.కనీస నిబంధనలు పాటించడం లేదు. ఎవరికి పడితే వారికి ఇష్టం వచ్చినట్లు అలాట్మెంట్ ఇస్తున్నారు..డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం ఎలాంటి అప్లికేషన్ పెట్టుకొని వ్యక్తులకు కాంగ్రెస్ మంత్రులు ఇండ్లు ఇస్తున్నారు. అక్రమంగా లోపాయికారి తనంతో డబ్బులు గుంజుతూ పైరవీ లేఖలతో అమ్ముకుంటున్నారు.హైదరాబాద్ నగర ప్రజలకు లక్ష డబుల్ బెడ్ రూం ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారు.అప్లికేషన్ పేరుమీద 10 వేల రూపాయలు కట్టించుకొని ప్రజలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. అరులక్షల రూపాయలు కట్టితే ఇండ్లు కేటాయేస్తం అంటున్నారు. నిరుపేదలు అరులక్షల రూపాయలు కట్టుకొనే స్థోమత ఉంటుందా అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూంలు కట్టించి ఒక్క రూపాయ తీసుకోకుంటా నిరుపేదలను ఇండ్లు అందించాం. మేడ్చల్ కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిపక్షపాతంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు ఒక్కరు కూడా డబుల్ బెడ్ రూం ఇండ్ల అవినీతిపై మాట్లాడారు. కాంగ్రెస్ మంత్రులు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇండ్లను ఇస్తే హైకోర్టుని ఆశ్రయిస్తామని అయన అన్నారు.

## కేంద్ర మంత్రిగా దగ్గుబాటి పేరు...

**న్యూఢిల్లీ :** కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. విద్యావ్యవస్థలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేశారు. ఇందులో యాదృచ్చికం ఏంటంటే.. స్వతహాగా విద్యార్థి నాయకుడిగా ఉండేవారు ధర్మేంద్ర ప్రధాన్. ఇప్పుడు అదే విద్యార్థి లోకం ఆందోళనల ఫలితంగా పదవికి దూరమయ్యారు. ఈ విషయాన్ని పక్కన పెడితే ఇప్పుడు తదుపరి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎవరు అనే చర్చ బలంగా నడుస్తోంది. అయితే ఈసారి సమర్థులకు అవకాశం ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారు. క్యాబినెట్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తున్నారు. అందులో భాగంగా ఏపీ నుంచి ఈసారి అవకాశం ఉంటుంది అనేది ప్రధానంగా జరుగుతున్న చర్చ. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఆమె క్యాబినెట్లో పనిచేసిన అనుభవం ఉండడంతో ఆమె వైపు మోది మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం ఇరకాటంలో పడింది. డ్యామేజ్ కంట్రోల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం స్పందించారు. పేపర్ లీకేజీ ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేయడంతో పాటు పారదర్శకంగా ఇకనుంచి వ్యవహరిస్తామని కూడా చెప్పుకొచ్చారు. మరోవైపు జనతా కాక్రోచ్ ఉద్యమంతో దేశ అంతర్గత భద్రతకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఉద్యమం పక్కదారి పట్టి ఛాన్స్ అధికంగా ఉంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించింది కేంద్ర ప్రభుత్వం. అందుకే విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించింది. అయితే తదుపరిగా ఈ బాధ్యతలు ఎవరు తీసుకుంటారు అనే ప్రశ్న వినిపించింది. అయితే ఆ అవకాశం ఏపీకి చెందిన మహిళ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి దక్కుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మూడోసారి ఎంపీ అయ్యారు దగ్గుబాటి పురందేశ్వరి. తెలుగుదేశం పార్టీ నాయకత్వంతో విభేదించి.. భర్త వెంకటేశ్వరరావు తో కలిసి పురందేశ్వరి 2004 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2009లో రెండోసారి పోటీ చేసి గెలిచారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రి పదవి చేపట్టారు. సమర్థవంతమైన నేతగా జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. 2014 ఎన్నికల కు ముందు అనూహ్యంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. పొత్తులో భాగంగా ఆమె రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలని భావించారు. కానీ వివిధ సమీకరణలో దక్కలేదు. ఇప్పుడు పునర్వ్యవస్థీకరణలో ఆమెకు చాన్స్ దక్కుతుందని ప్రచారం జరిగింది. ఇంతవరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు మోడీ. ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పురందేశ్వరికి ఆ శాఖ ఇస్తారని తెలుస్తోంది. అయితే పునర్వవస్థీకరణలో భాగంగా ఇస్తారా? లేకుంటే ఇప్పుడే ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

## డివిజనల్ బెంచ్ కు సర్కార్..

## ప్లై ఓవర్ల కింద విద్యుద్ సబ్ స్టేషన్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ప్లై ఓవర్స్ కింద ఉన్న ఖాళీ స్థలాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జ్ కింద ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్ స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఛైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్లై ఓవర్స్ స్ట్రక్చర్ కు ఎలాంటి హాని కలుగకుండా సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతామన్నారు. వీటి నిర్మాణాల వల్ల ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ తగ్గడంతో పాటు , కొత్త కనెక్షన్ లకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నగరంలో ఐదు చోట్ల ప్లై ఓవర్ కింద స్థలాలను గుర్తించామని , త్వరలో అక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని ఆయన వివరించారు.

## కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్ జరిగింది. స్నాచర్ ఒక వృద్ధురాలి మెడలో నుంచి మూడు తులాల చైన్ లాక్కెల్లాడు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిగిలోని హెచ్ఎఎల్ కాలనీ లో చైన్ స్నాచింగ్ జరిగింది. ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలు వెంకమ్మ(80) మెడలో నుండి 3తులాల గొలుసునుదుండగుడు లాక్కెళ్లాడు. కాలనీ వాసులు చైన్ స్నాచర్ ను వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేసారు. చైన్ స్నాచింగ్ చేసిన బైక్ ను వదిలి కాలనీవాసుల నుండి నిందితుడు తప్పించుకు పారిపోయాడు. ..

## దేశంలోనే స్కూళ్ల ఫీజుల్లో హై'డర్' బాద్

**హైద్రాబాద్ :** హైదరాబాద్లో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత మోగుతోంది. ఎలాంటి నిబంధనలు లేకుండా పాఠశాలలు 40 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజులను పెంచుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఫీజుల పెంపుపై దేశవ్యాప్తంగా అత్యధిక ఫిర్యాదులు హైదరాబాద్ నుంచే వస్తున్నట్లు తెలిపింది. గృహ రుణ ఈఎంఐలతో సమానంగా మారుతున్న స్కూల్ ఫీజుల వల్ల విద్య మధ్యతరగతికి భారంగా మారుతోందని, ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.ఒకప్పుడు విద్య అంటే జ్ఞాన దానం.. నేడు విద్య అంటే లాభసాటి వ్యాపారం. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు చదువును ఒక సేవగా కాకుండా.. లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారంగా మార్చేశాయి. ఫీజుల మోత, డొనేషన్ల బాదుడు, పుస్తకాలు-యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో.. ఫీజులకి సంబంధించిన ఫిర్యాదులలో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి నగరాలలో ఒకటిగా నిలిచింది. ఇతర మెట్రో నగరాలలో ఫీజుల పెరుగుదల సాధారణంగా 10 నుంచి 30 శాతం వరకు ఉండగా.. హైదరాబాద్లో మాత్రం ఎలాంటి నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని

## ఔదత్పూర్ ప్రభుత్వ సీలింగ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 28:** నగల్గిద్ద మండలం ఔదత్పూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 12, 15లో ఉన్న ప్రభుత్వ సీలింగ్ భూమిని కొందరు వ్యక్తులు చట్టవిరుద్ధంగా అక్రమ పద్ధతిలో సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సామాజిక కార్యకర్త అబ్దుల్ రహీం ఆరోపించారు. అక్రమ రిజిస్ట్రేషన్‌పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా జరిగిన సేల్ డీడ్‌ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వానికి చెందిన కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా బదలాయించుకోవడం వెనుక పెద్ద కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానన్నారు.

ఈ సందర్భంగా ఆయనతో పాటు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తి పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్లలో అసంతృప్తులు

**నెల్లూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటు వెళ్తుందో తెలియడం లేదు. ఆ పార్టీ సీనియర్లలో ఆందోళన అదే. ప్రజా పోరాటాలు చేయడం లేదు. ప్రజా ఆందోళనలు నిర్వహించడం లేదు.. జాతీయస్థాయిలో జరుగుతున్న పెద్ద ఉద్యమాలకు మద్దతు తెలపడం లేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చుట్టూ వివాదాలు, కేసులు నడుస్తున్నాయి. అలాగని గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులు కావు. ఇందులో నేరుగా కూటమి ప్రభుత్వం కలుగజేసుకోవడం లేదు. కానీ ఒక్క వైసీపీ నేతపై కేసు నమోదు అవుతుంది. అరెస్టుల పర్వం నడుస్తోంది. దీనిపైనే వైసీపీలో సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. వ్యక్తిగత వ్యవహార శైలితో పార్టీని కొంతమంది నేతలు డ్యామేజ్ చేస్తున్నారన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఇది పార్టీ పై ప్రతికూలత చూపుతోందన్న ఆవేదన సీనియర్లలో ఉంది. ఇన్ని రోజులు అధినేత జగన్మోహన్ రెడ్డి ఏం చేసినా ఊరుకున్నామని.. ఇకనుంచి ఊరుకోబోమని వారు చెబుతున్నారు. హెచ్చరించినంత పని చేస్తున్నారు.కొద్ది రోజుల కిందట సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పార్టీలోనే పవర్ఫుల్ నేత ఆయన. మరి ఎందుకు ఆ స్థాయిలో మాట్లాడడం లేదు అని రిపోర్టర్ ప్రశ్నించేసరికి పెద్దిరెడ్డి వింత సమాధానం చెప్పారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదనతో సంకేతాలు ఇచ్చారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని.. తాను అటువంటిదే కోరుకుంటానని.. తమ పార్టీ నేత అంబటి రాంబాబు లా మాట్లాడను అంటూ చురకలు అంటించారు. అయితే అది అంబటి రాంబాబు నువ్వు ఉద్దేశించింది కాదు. తెర వెనుక జగన్ వైఖరిని తప్పు పట్టడమే దాని ముఖ్య ఉద్దేశం. ఒక్క పెద్దిరెడ్డి మాత్రమే కాదు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి సీనియర్ నేతలు వైసీపీలో అనవసర వ్యాఖ్యలు చేసే నాయకుల వైఖరిని తప్పుపడుతున్నట్లు